అంబేడ్కర్ స్ఫూర్తితో పయనిద్దాం

కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, సింగరేణి, కేటీపీఎస్‌లో అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. వక్తలు మాట్లాడుతూ.. అంబేడ్కర్ జాతి గర్వించ తగిన మహోన్నత వ్యక్తి అని, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. దళిత, బహుజనుల అభ్యున్నతికి శ్రమించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


పాల్వంచ: ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో...


పాల్వంచ: బీఎస్పీ కార్యాలయం వద్ద...


పాల్వంచ: నివాళులర్పిస్తున్న ఎడవల్లి కృష్ణ


కొత్తగూడెంరూరల్: జీఎస్‌ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ రాజేందర్


కొత్తగూడెంఅర్బన్: గ్రంథాలయంలో.. పూలమాల వేస్తున్న చైర్మన్ దిండిగల రాజేందర్



చుంచుపల్లి: వేడుకలకు హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు, మండల పరిషత్ కార్యాలయంలో...



ఇల్లెందు: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కార్యాలయంలో.. చైర్మన్ డీవీ


జూలూరుపాడు: చంద్రుగొండ క్రాస్ రోడ్‌లో..


మాచినేనిపేటతండాలో..


పాల్వంచరూరల్: లక్ష్మీదేవిపల్లిలో నివాళి అర్పిస్తున్న గురుకుల విద్యార్థులు


బస్టాండ్ సెంటర్‌లో అన్నదానం చేస్తున్న ఎస్‌ఐలు



కొత్తగూడెంఅర్బన్: మున్సిపల్ కార్యాలయంలో.., గాంధీపథం ఆధ్వర్యంలో..


చుంచుపల్లి: కొత్తగూడెం సొసైటీ కార్యాలయంలో..


సుజాతనగర్: నివాళి అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు


చుంచుపల్లి: జెడ్పీ కార్యాలయంలో..


సింగరేణి(కొత్తగూడెం): పూలమాలలు వేస్తున్న సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి


10వ వార్డులో.. నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ పద్మ


సూపర్‌బజార్(కొత్తగూడెం): సింగరేణి మహిళా కళాశాలలో



ఇల్లెందురూరల్: ధనియాలపాడులో సర్పంచ్ తిరుపతి ఆధ్వర్యంలో.., నివాళులర్పిస్తున్న ఎన్డీ నాయకులు



టేకులపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో.., మండల కేంద్రంలో నివాళులర్పిస్తున్న నాయకులు

క్లుప్తంగా

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

పాల్వంచరూరల్: ప్రజావ్యతిరేక విధానాలు అలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లికృష్ణ అన్నారు. కొత్తసూరారం, పాతసూరారం, కొయ్యగుంపు గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ అభియాన్ జోడో యాత్ర నిర్వహించారు. ఎడవల్లి మాట్లాడుతూ.. బంగారు తెలంగాణలో తాగునీళ్లు కరువయ్యాయన్నారు. ఇంటింటికి మంచినీళ్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్ గ్రామాల్లో తాగునీరు రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. అర్హత కలిగిన వారికి పింఛన్లు కూడా ఇవ్వడం లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి నేటికీ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలకులు ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించారన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజల జీవితాలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమన్నారు. నూకల రంగారావు, కొండం వెంకన్న గౌడ్, పైడిపల్లి మనోహర్, బత్తుల వెంకటేశ్వరరావు, చంద్రగిరి, సత్యనారాయణ, చంటి, రాములు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన ప్రజాప్రతినిధులు


హైదరాబాద్ వెళ్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఇల్లెందురూరల్: రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు శుక్రవారం తెల్లవారుజామున భారీగా తరలివెళ్లారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీఓ అప్పారావు, ఎంపీఓ చిరంజీవి వెళ్లారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న చైర్‌పర్సన్


హైదరాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉందని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శుక్రవారం చైర్‌పర్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం కౌన్సిలర్లతో కలిసి సీతాలక్ష్మి మాట్లాడారు. ఆవిష్కరణకు హాజరైన వారిలో టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, కౌన్సిలర్లు పరమేష్ యాదవ్, రుక్మాంగదర్‌బండారి తదితరులున్నారు.

హేమచంద్రాపురంలో అంబేడ్కర్ జయంతి

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురంలో శుక్రవారం అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు జగన్, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజలపై అల్లా దీవెనలు ఉండాలి


ప్రార్థన చేస్తున్న పొంగులేటి, కోరం కనకయ్య

చుంచుపల్లి: సమాజంతో పాటు అన్ని వర్గాల ప్రజలపై అల్లా దీవెనలు ఉండాలని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఆయన ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదట రోజా దీక్షలో ఉన్న ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం ఎంతో పవిత్రమైందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, నాయకులు ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, మైనార్టీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం ఎంతో పవిత్రమైంది

పాల్వంచ: రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక నటరాజ్ సెంటర్ జామా మసీద్‌లో ఎడవల్లి కృష్ణ ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో భక్తి మార్గంలో ఉపవాసం చేయడం వలన ఆరోగ్యపరమైన ఉపయోగాలు ఉన్నట్లు చెప్పారు. నూకల రంగారావు, జలీల్, చాంద్ పాషా, మనోహరరావు, వెంకన్న గౌడ్, చంద్రగిరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వరరావు, షఫీ, ఫాయాజ్, ఇబ్రహీం ఖాజా పాల్గొన్నారు.

ఐక్యత, స్నేహానికి ఇఫ్తార్ నిదర్శనం


మాట్లాడుతున్న మడత వెంకట్‌గౌడ్

ఇల్లెందు: ఐక్యత, స్నేహం ఇఫ్తార్‌కు నిదర్శనమని, ప్రతిఒక్కరూ సాటి వారితో సఖ్యతగా మెలగాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐతా ఫంక్షన్ హాల్‌లో ముస్లింకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ.. ముస్లింల ఉపవాస దీక్షల్లో వారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయటం వారి త్యాగానికి, ఐక్యతకు చిహ్నమని, పవిత్ర రంజాన్ మాసంలో పాల్గొనటం తన అదృష్టమన్నారు. అనంతరం స్వయంగా విందు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మడత రమ, వెంకట్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మెరుగైన వేతనం ఇవ్వండి


ఇల్లెందురూరల్: ప్రదర్శన నిర్వహిస్తున్న వీఓఏలు


పాల్వంచరూరల్: వినతిపత్రం అందజేస్తున్న ఐకేపీ, వీఓఏలు

ఇల్లెందురూరల్: సుదీర్ఘకాలంగా అంకితభావంతో సేవలందిస్తున్న చిరుద్యోగుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని వీఓఏల సంఘం నాయకులు బానోత్ మోతీలాల్, సుల్తానా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శుక్రవారం ఇల్లెందులో ప్రదర్శన నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదుపు సంఘాల ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్నప్పటికీ వేతనాల విషయంలో వీఓఏలు నిర్లక్ష్యానికి గురవుతున్నారని వాపోయారు. గతంలో ఉద్యమాల ద్వారా రూ.2వేలు వేతనం, మరోసారి సమ్మె ద్వారా రూ.3వేలు వేతనం సాధించుకున్నామని గుర్తుచేశారు. పై అధికారుల ఒత్తిడిని భరిస్తూ మెరుగైన పనితీరు కనబరుస్తున్నప్పటికీ సెర్ప్ ఉద్యోగులకు పేస్కేల్ ప్రకటించిన ప్రభుత్వం తమను విస్మరించడం బాధాకరమన్నారు. తమను కూడా సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

పాల్వంచరూరల్: ఐకేపీ, వీఏఓలకు కనీస వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కన్వీనర్ కె.సత్య మాట్లాడుతూ.. ఐకేపీ, వీఏఓల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించని పక్షంలో ప్రత్యక్ష పోరాటం చేస్తామన్నారు. గుర్రం రాములు అనురాధ, రమేష్, రమాదేవి, ఉమ, రోజ, పద్మ పాల్గొన్నారు.

ఆలయాల్లో అన్నదానం


అన్నదానం చేస్తున్న అయ్యప్ప భక్తులు

జూలూరుపాడు: శ్రీఅయ్యప్పస్వామి జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పలు ఆలయాల్లో అయ్యప్ప భక్తులు అన్నదానం నిర్వహించారు. భేతాళపాడు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, పడమటనర్సాపురం శ్రీసీతారామాలయం, పాపకొల్లు శ్రీ ఉమా సోమలింగేశ్వర ఆలయంలో శ్రీఅయ్యప్పస్వామికి అర్చకులు అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అయ్యప్ప దీక్ష ప్రచార కమిటీ ఎన్నిక


బలరాముడికి నియామక పత్రం అందజేస్తున్న చంద్రశేఖర్

టేకులపల్లి: అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి టేకులపల్లి మండల నూతన కమిటీని శుక్రవారం స్థానిక శ్రీకోదండ రామాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిట్టపల్లి బలరాముడు, కార్యదర్శిగా ధరావత్ లాలునాయక్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గుత్తా చంద్రశేఖర్, ఇల్లెందు అయ్యప్ప స్వామి ఆలయం చైర్మన్ కొప్పురావూరి భాస్కర్‌రావు, గురుస్వాములు గుండా నరసింహారావు, గుడిపూడి మోహన్‌రావు, తోటకూరి జయంత్, మాన్‌సింగ్, ముత్తు, అశోక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజీనామా చేయాల్సిందే..


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య

టేకులపల్లి: నేను కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి టీఆర్ఎస్‌లో చేరి పదవిని అనుభవించి, ఇప్పుడు పార్టీ వీడిన నేను పదవికి రాజీనామా చేయాలని విమర్శిస్తున్న ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ చేసిందేమిటి? ఆమె కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి టీఆర్ఎస్‌లో చేరలేదా? ఆమె కాంగ్రెస్‌ను మోసం చేయలేదా? నన్ను విమర్శించే ముందు ఆమె కూడా ఆలోచించాలి ఆమె కూడా పదవికి రాజీనామా చేయాల్సిందేనని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం టేకులపల్లి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య కాలంలో కోయగూడెం పంచాయతీలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని ఎమ్మెల్యే అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక్క బ్రిడ్జికి శంకుస్థాపన చేస్తే మండలం మొత్తం అభివృద్ధి చేసినట్లా, తన హయాంలో ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు నుంచి లచ్చగూడెం బీటీ రోడ్డు నిర్మించడం జరిగిందని, ఆ రోడ్డులో భాగంగానే కోయగూడెంలో బ్రిడ్జి మంజూరు అయిందన్నారు. ఆ బ్రిడ్జిని ఎమ్మెల్యే తెచ్చినట్లు ప్రచారం చేసుకోవడం శోచనీయమని అన్నారు. కోయగూడెంలో సీసీరోడ్లు, కోయగూడెం నుంచి గంగాపురం, రావులపాడు, టేకులపల్లి నుంచి మర్రిగూడెం వరకు తదితర బీటీ రోడ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాజకీయాలు చేసేటప్పుడు ఆచితూచి మాట్లాడాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిచేది ప్రజా సేవ చేయడానికే కాని కుటుంబానికి కాదని తెలిపారు. 2014లో తాను గెలిచిన తరువాత 200 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే గ్రామం దాసుతండాలోనూ సీసీ రోడ్లు వేయించింది నేనే అన్నారు. నా అనుచరులు, అభిమానులను వేధించి, అక్రమ కేసులు పెట్టించారని, భౌతిక దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్‌ను వీడాల్సి వచ్చిందన్నారు. ఉండేటి ప్రసాద్, బాణోతు సరోజిని, సర్పంచ్‌లు పూనెం ఉమ, బోడ నిరోషా, నిర్మల, అజ్మీర బుజ్జి, పూనెం సురేందర్, మోకాళ్ల పోశాలు, బాణోతు భద్రు, బోడ మంగీలాల్, మధు రెడ్డి, రవి, సర్దార్, గణేష్, చందర్ పాల్గొన్నారు.

స్వామి శరణం.. అయ్యప్ప శరణం

ఇల్లెందు: అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా రాష్ట్ర దేవాదయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక హరిహర క్షేత్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత నిజరూప దర్శనం కార్యక్రమం అనంతరం పంచామృతాభిషేకములు, మహాపడి పూజ నిర్వహించారు. మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎల్.కృష్ణ ముఖ్య అతిథులుగా బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, జీఎం షాలేమురాజు, డీఎస్పీ రమణమూర్తి తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తల మండలి సభ్యులు ఆర్.చంద్రశేఖర్, డి.కృష్ణ, డి.నాగరాజు, పి.స్వర్ణలత, కె.సంధ్య, ఈఓ సూర్య ప్రకాశరావు, పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.


టేకులపల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు

టేకులపల్లి: అయ్యప్ప స్వామి పుట్టిన రోజుని పురస్కరించుకుని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో శుక్రవారం టేకులపల్లి రామాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గురుస్వామి మిట్టపల్లి బలరాముడు అర్చకత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామిని స్మరిస్తూ గీతాలు ఆలపించారు. జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య పూజల్లో పాల్గొని అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రాధ, సర్పంచ్ బోడ నిరోషా, సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధ్యక్షుడు గుత్తా చంద్రశేఖర్, భద్రాద్రి జిల్లా గౌరవాధ్యక్షుడు కొప్పురావూరి భాస్కర్‌రావు, రిటైర్డ్ తహసీల్దార్ ముత్తయ్య, గురుస్వాములు గుండా నరసింహారావు, గుడిపూడి మోహన్‌రావు, రాధాకృష్ణ, బోడ బాలు, జయంత్, రమణ, తావుర్యా, వార్డు సభ్యులు పాల్గొన్నారు. బేతంపూడి గ్రామంలోని కోదండ రామాలయంలో గురుస్వామి అనుగోజు నటరాజ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. గురుస్వాములు నరసింహారావు, సురేష్, శ్రీనివాస్‌రావు, శ్రీను, సాంబ, రాము, రామనర్సయ్య, ప్రసాద్, సాయి, వీరేందర్ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్..

టేకులపల్లి మండల కేంద్రంలోని పీఏసీఎస్ సొసైటీ కార్యాలయం వద్ద, మాంటిస్సోరీ పాఠశాల ఎదురుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అతి తక్కువ ఎత్తులో చిన్న పిల్లలకు సైతం అందేలా ప్రమాదకరంగా ఉంది. సొసైటీ కార్యాలయానికి తరుచూ వందల సంఖ్యలో రైతులు వచ్చిపోతుంటారు. పాఠశాలలో 500 మంది బాలబాలికలు ఉన్నారు. ఇలాంటి ఈ ప్రాంతంలో ఎలాంటి రక్షణ చర్యలు లేకుండానే ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. ఎటువంటి ప్రమాదాలు జరగకముందే ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు పెంచి రక్షణగా కంచె నిర్మించాలని, లేదా వేరే చోటుకి మార్చాలని స్థానికులు కోరుతున్నారు. - టేకులపల్లి



ప్రశ్నించాల్సిన అధికారి : హెచ్.దేవా,
విద్యుత్ శాఖ ఏఈ, టేకులపల్లి
సెల్ నంబర్ : 9440811562